సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం, ఏప్రిల్ 20 2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# యేసు పునరుత్థాన శక్తిని ఆస్వాదించండి


▶▶ మానవ సుగుణాలను ఆదర్శ ప్రాయం చేసిన దయామయుడు ▶▶ ఆత్మకు పునర్జన్మ ఉంటుందని విశ్వసించిన క్రీస్తు

**అన్యులు లేక యూదేతర ప్రపంచంలో మంచి దేవుడుగా, సహజమైన ప్రేమను, మానవ సుగుణాలను ఆదర్శప్రాయం చేసిన దయామయుడుగా యేసుక్రీస్తు కొనియాడబడుచున్నాడు. ఇశ్రాయేలు 12 గోత్రాలలో యెహూదా(యూదు) గోత్రీకుడైన యేసు మరణించి తిరిగి లేవాడు. యేసు తిరిగి లేచిన సునరుత్థాన దినమును, క్రైస్తవ సమాజం ఈస్టరు పండుగగా ఆచరిస్తుంది.**

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్**

ఎందుకంటే, ఇశ్రాయేలీయుల పితరుల దేవుడు, మరణించి సమాధి చేయబడిన యేసును, మరణం నుండి లేపి, తన మహిమలోనికి చేర్చుకున్నాడు. అపోస్తలుల కార్యములు 2:32,36, 5:30-32 దీనికి మేము సాక్షులమని ఆయన శిష్యులు బాహటంగా తెలియజేశారు. పరలోకం చేరిన యేసుకు దేవుడు భూమి పై సర్వాధికారం ఇచ్చాడు. అందువలన, తాము కూడా యేసు చెప్పిన మార్గంలో పయనిస్తే మరణానంతరం తమను కూడా దేవుని సన్నిధిలోనికి లేక పరలోకానికి యేము చేర్చుతాడనే బలమైన విశ్వాసాన్ని యూదేతర క్రైస్తవులు కలిగిఉన్నారు. అందుకే తమ ప్రార్ధనలో యేసు క్రీస్తు ద్వారా అడుగుచున్నాము తండ్రి అని చివరి మాటగా వెలుకుతారు.

పునరుత్థానమనే పదాన్ని హీబ్రూ






# చిన్నారులకు భగవద్గీత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని శ్రీ విమలానంద ఆశ్రమంలో సద్గురు శుభ వేదికలో చిన్నారులకు భగవద్గీత నేర్పేందుకు భారత ట్రస్ట్ సభ్యులు ముందుకు వచ్చారు. భగవద్గీత నేర్పేందుకుగాను శుభవేదిక వద్ద శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 25 నుండి భగవద్గీత చిన్నారులకు విధిగా నేర్పించడం జరుగుతుందని, చిన్నారులతో పాటు పెద్దలు కూడా భగవద్గీతను ఔ పాసనం పట్టేందుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి అధ్యక్షురాలు జంపాల కుసుమ కుమారి, గద్దె శివకుమారి, జాగృతి భారత ట్రస్ట్ అధ్యక్షులు పి. గణేష్, చింతమనేని విజయ్, శారద, ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ల దుమ్ము దులిపి



చెక్" థీమ్ తో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరేట్లో కలెక్టర్ పి అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం "ఈ– చెక్" థీమ్ తో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరేట్లో కలెక్టర్ పి అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజరు రత్నకుమారి తెలిపారు. ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి జరుగుతున్న పోషణ్ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా శనివారం మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.

పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తదితర వాటితో పోషణ్‌పక్వాడ లోగో ఏర్పాటు చేశారు. పోషణ్ పక్వాడ గురించి అవగాహన కల్పించారు. పాలు, గుడ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు అధికంగా తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం, సౌభాగ్యం కోసం " వాక్ ఫర్ జీసస్"

## -తరలి వచ్చిన క్రైస్తవ సంఘాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ప్రతీ ఏడాది గుడ్ ఫ్రైడే తర్వాత రోజు వచ్చే శనివారం నిర్వహించే క్రైస్తవ చైతన్య యాత్ర " వాక్ ఫర్ జీసస్" ఈ శనివారం ఉదయం 6 గంటలకు మంగళగిరిలో ఆరంభమైంది. అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ "శాంతి ర్యాలీ" గౌతమ బుద్ధా రోడ్ మీదుగా సాగింది.. పాత బస్టాండ్,, ఊర్వశి థియేటర్ మీదుగా పాత మంగళగిరిలో ప్రవేశించి, పాత బస్తీ క్రిస్టియన్ పేట మీదుగా హుస్సేన్ కట్ట,, వీ టీ జే ఎం డిగ్రీ కాలేజ్ మీదుగా, రాజీవ్ సెంటర్, నాంచారమ్మ చెరువు,, గాలి గోపురం మీదుగా ఈద్గా గ్రౌండ్స్ చేరుకుంది. దారి పొడవునా " సెక్యుల రిజం, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి" మైనార్టీ వర్గాలపై దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ చైతన్య కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ కేకే రవికుమార్, పి.తిమోతి, బి.రవి ప్రకాష్, కన్వీనర్లు ఏ.వీ.ఎస్. మణి బి.రాజు, పి.దయారత్నకుమార్, ఫెలోషిప్ బోర్డ్ మెంబర్స్ బి.వివేక్, కె.రూఫస్,ఆర్. వై.దాసు, ఫాదర్ చిన్నపరెడ్డి, రెవ.వరప్రసాద్, దాసి పాల్,నామా నవీన్,తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఐ.జోసెఫ్, జే ఎం జె (ఆర్ సీ ఎం)సిస్టర్స్, నిర్మల జ్యోతి, నిర్మల హైస్కూల్ ప్రిన్సిపల్ జ్ఞాన



సుందరి, జె ఏ సీ ప్రతినిధులు జి మృత్యుంజయుడు, ఎం. సుధీర్, లాబాను సుకుమార్, ఎస్.మోజస్, కే.దేవ భూషణం, టి. ప్రశాంత్ బాబు, మల్లవరపు రమేష్, స్టాన్లీ, బి కిరణ్, పి అరుణ్ కుమార్, కే.శ్యాంబాబు, ఎన్.విజయ రాజు, కే విజయ భాస్కర్, మాతంగి విజయభాస్కర్,, హెబ్రోన్ చర్చ్ సీనియర్ పాస్టర్ బందారు క్రిస్టాఫర్, తెలుగుదేశం పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, సోషల్ యాక్టివిస్టుమల్లవరపు రమేష్ బాబు, కారుమంచి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ శ్రీ మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమం నందు అన్నదానం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణం నందు గల మాతృ శ్రీ మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమం నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రోసూరు మండలం, ఊటుకూరు గ్రామానికి చెందిన షేక్ సైదా వలి షకీలా దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం చేశారు. పుచ్చకాయలు, అరటికాయలు, గారెలు, స్వీట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ సైదా వలి షకీలా మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు, అనాధలకు, వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఇక్కడ ఉన్న గోమాతకు పండ్లు, గడ్డి పెట్టడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైదా వలి దంపతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల బుల్లిబాబు, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు మాలింపాటి సౌజన్య రమేష్, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఏడుకొండలు, హెల్ప్ ఫౌండేషన్ కో –ఆర్డినేటర్ రాహుల్ పాల్గొన్నారు.

## పీసీ షెడ్లలో ఎలక్ట్రానిక్ వ్యర్థ రీ సైక్లింగ్

**నూజెండ్ల మేజర్ న్యూస్:**

స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మండల కేంద్రము మరియు అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించి ఎస్ డబ్ల్యు పిసి షెడ్లకు తరలించి రీసైక్లింగ్ చేయడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ వరదా సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడి ప్రక్కన పడేసినటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులైన వాటిని శనివారం సేకరించడం జరిగింది. వీటిని తిరిగి ఎస్ డబ్ల్యు పిసి షెడ్స్‌కి పంపించడం జరుగుతుందని తెలి పారు.





ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, పంచాయతీ రాజ్ ఏఈ అల్లా బక్షు,ఏపీఓ ఆంజనేయరాజు, హౌసింగ్ ఏఈ ఎలమంద, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ముక్కంటి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సోనియా, రాహుల్ గాంధీల బొమ్మలు దగ్ధం

## యువజన విభాగం అధ్యక్షులు మైలా హరికృష్ణ

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్ నందు నేషనల్ హెరాల్డ్ స్కామ్ కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ పూర్వ అధ్యక్షులు సోనియాగాంధీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసినటువంటి కుంభకోణానికి వ్యతిరేకంగా నిరసనగా వారి బొమ్మలను దానం చేశారు. ఈ కార్యక్ర మంలో గుంటూరు జిల్లా బీజేపీ యువజన విభాగం అధ్యక్షులు మైలా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన స్వాతంత్ర సమరయోధుల భూములు ఏవైతే కాంగ్రెస్ పార్టీ తక్కువ ధరకే తీసుకొని ఆ రోజున అధికారం అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడింది. పేద ప్రజలకి అన్యాయం చేసిన కుంభకోణాలకి అడ్డు లేకుండా పోయింది. వీళ్ళు మళ్ళీ బిజెపి గురించి నరేంద్ర మోడీ గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. వేల కోట్ల కుంభకోణానికి సంబంధించి సుప్రీంకోర్టు నిస్పక్ష పాతంగా విచరణ జరిపి నిందితుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చరకా కుమార్ గౌడ్ , యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ యశ్వంత్, యువమోర్చ నాయకులు తానుచింతల అనిల్, ఉపాధ్యక్షులు రామిశెట్టి గోపి, బాల కోటయ్య, రామాచార్యులు రాజా, యువమోర్చా



కార్యవర్గ సభ్యులు పాలెం రాజశేఖర్, తోకల హరి, వెంకట్, సాయినాథ్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ప్రవీణ్, యువ మోర్చా మండల అధ్యక్షులు సాయి రాధాకృష్ణ, బ్రహ్మయ్య, ఆరుద్ర గోపి , మణికంఠ ప్రసాద్, బిజెపి తాడికొండ అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మయ్య, తాడువాయి రామకృష్ణ, బజరంగ్ రామకృష్ణ, పద్మనాభం, జితేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యేసు పునరుత్థాన శక్తిని ఆస్వాదించండి

(మొదటి పేజీ తరువాయి)

భాషలో తక్కుమావ్, గ్రీకులో అవస్థానీయన్ అంటారు. మరణానంతరం శరీరం మట్టిలో కలిసిపోతుంది. అత్మ మాత్రం పాతాళం లేక ఆత్మలలోకం చేర్చబడుతుంది.

యుగాంతం తరువాత అఆత్మ పునరుత్థానం ద్వారా దేవుని వన్నిధికి చేరుతుందని యూదుల విశ్వాసం, దీనికి భిన్నంగా క్రీ.పూర్వం 1200ల వాటి ఈజిప్ట్నవారు భౌతిక శరీర తిరిగి బ్రతుకుతుందని విశ్వసించారు. అందుచేత చనిపోయిన వారిని మమ్మీలుగా తయారుచేశారు. మరికొన్ని జాతులవారు మృతుల ఆత్మకు పునర్జన్మ ఉంటుందని విశ్వసించారు. దాదాపు క్రీ.శకం 30వ సం?రం నుండి క్రైస్తవుల సువార్త ప్రచారాలకు యేసు ఆత్మ పునరుత్థానమే నిజమైన పునాది అని పరిశోధకుడు లూకా గుర్తించాడు. ఆయన యేసు సంపూర్ణ చరిత్రను పరిశోధించి వ్రాసిన విషయాలను, అవాటి, ఘనత వహించిన రోమా తత్వవేత్త థియోఫిలస్కు లూకా సువార్త, అపోస్తలుల కార్యములనే గ్రంథముల రూపంలో అందించాడు... ఈ దశలో క్రైస్తవులు తమ ప్రచారంలో భాగంగా, యేసు చరిత్రను స్పష్టంగా వివరించటానికి, యూదు లేఖనాలు, చరిత్ర గ్రందాలనే మూలాధారంగా ఉపయోగిస్తున్నారు. కాని, యూదులకే పరిమితమైన ఆ లేఖనాలు మహాగ్రత పూరితమైన దేవోక్తులని ఎవరికీ తెలియదు.

ప్రకటన 1:1-5 దేవుని సన్నిధి చేరి సింహాసనాశీమద్దై ఉన్న యేసు. దాదాపు క్రీ.శ 50వ సం?రంలో దేవునియొద్ద సెలవు తీసుకొని, దేవుడు సిద్ధంచేసిన భవిష్యత్ ప్రణాళికను తెలియజేయటానికి, సిరియాదేశంలోని ని సత్మాను ద్వీపంలో ఖైదీచేయబడి ఉన్న తన శిష్యుడైన యోహాను వద్దకు వచ్చి ఆత్మరూపంలో ప్రత్యక్షమయ్యాడు.

యేము తెచ్చిన వర్తమానం ప్రకారం ప్రతి ఇశ్రాయేలు-యూదుడు దుర్బోధను జయించాలని. జయించువారికి ఇవ్వటానికి దేవుని సన్నిధిలో అక్షయమైన బహుమతులు సిద్ధంచేశానని యేసు తెలియజేశాడు. ఆ విషయాలను గ్రీకుభాషలో అపోకలిప్సిస్ (ప్రకటన) గ్రంథంలో వ్రాసి టర్కీదేశంలో ఉన్న ప్రముఖ పట్టణాలైన ఎఫెసు, స్మర్న, పెర్గము, సార్దీస్, తుయతైరా, ఫిలదెల్ఫియా, అశోదికియా అనే ఏడు సంఘాల(కినిసిత్, సువగ్నోల్‌లో ఉన్న పెద్దల(దూత)కు అందచేశాడు. అలాగే బైబిలు అనే గ్రీకు సదావికీ పుస్తకం లేక గ్రంథం అని అర్థం.

యేసు సమకాలీన చరిత్రను పరిశీలిస్తే, ఆదినములలో రోమా చక్రవర్తి అగస్టస్ సీజర్ మొదటి ప్రపంచ జనాభా లెక్కలలో, తమ తమ పేర్లను పేర్లను నమోదు చేసుకోవాలని ప్రకటించాడు. క్రీ.పూర్వం 04-02వ సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా 3దు కోట్లమంది ఉన్నట్లు గుర్తించారు. నేటి ప్రపంచ జనాభా 8.23 కోట్లమందికి పైగా ఉన్నారు. ఈ క్రమంలో తమ పేర్ల నమోదు కొరకు నజరేతు గ్రామంనుండి క్రీ.పూ04వ సంబరంలో, భూమికి నట్టనడమన ఉన్న ఇశ్రాయేలు దేశంలోని బెత్లహేము (రొట్టెల ఇల్లు)కు యేసు తల్లిదండ్రులు వచ్చారు. అక్కడే యేసు (యెషూవా) జన్మించారు. యేసు వ్యవసాయం, వడ్రంగి పనులను చేశాడు. దేవుని పిలుపుమేరకు ముప్పై ఒకటవ సం?రంనుండి మూడున్నర సంబరాల వయస్సులో, దేవుని పరలోక రాజ్యం గురించి ప్రకటించాడు. దేవుని చిత్తప్రకారమే యెరూషలేములో మరణించాడు. ఆయన చరిత్ర పరిశుద్ధుల (కెతబీమ్) గ్రంథాలలో చేర్చబడింది.



ప్రామాణిక మోషే ధర్మశాస్త్రం (తోరా) ప్రకారం, దేవుడు, మానవులకు ఆదిపితరులైన ఆదాము హవ్వలను నిర్మించాడు. వారి సంతానమైన మనము, మృతిచెందిన తరువాత మన ఆత్మలు, భూమి మధ్యలో ఉన్న పాతాళం లేదా ఆత్మల స్థావరంలో చేర్చబడుతాయి,

మానవులు బ్రతికి ఉండగా చేసిన మంచి-చెడు వేముల విషయమై, ఆకాశం- భూమి అంతరించిపోయిన తరువాత, ఆ ఆత్మలకు దేవుని ఎదుట తీర్పు జరుగుతుంది. చెడ్డక్రియలు చేసిన మానవ ఆత్మలు, అంతములేని అనంతకాలం శిక్ష అనుభవించటానికి అగ్నిగుండము లోనికి చేర్చబడుతాయి. ఇలా జరగకూడదని అదృశ్యదేవుడు, యూదులకు-యూదేతరులకు, 35 ప్రేమును శమపరచటానికి యేసును పుట్టించాడు. ఆయనను గురించిన సువార్త ప్రచారాల ద్వారా, ఆయా భాషలు మాట్లాడే ప్రజలను తన వైపుకు ఆకర్షిస్తున్నాడు. లేకుంటే వారు యేసువిగాని, ఆయనను పరలోకం నుండి పంపిన దేవునిగాని మనపరచటం అసాధ్యమని యేము ముందుగానే తెలియజేశాడు. ఒకరోజు యూదు యాదక ప్రవిష్ణులు, నీ వెవరికోసం వచ్చావని యేసును అడుగుతారు. మత్తయి సువార్త 15:24, యోహాను 10:15-16,11:50-52 అందుకు యేసు, నశించిన గొర్రెల (ఇశ్రాయేలు)ను వెదకి రక్షించటానికి వచ్చానని, పంపబడ్డానని చెప్పాడు. అలాగే అన్యదేశాలలో చెదిరిపోయి ఉన్న వశించిన ఇశ్రాయేలీయులే కాశీ, త్వరలో నశించిపోయి అన్యదేశాలు చేరనున్న ఇశ్రాయేలీయ (గొర్రెలు)ల కొరకు కూడా ప్రాణం పెట్టటానికి వచ్చానని యేసు తెలియజేశాడు.

ఇశ్రాయేలు-యూదుల ఆధ్యాత్మిక చరిత్ర ప్రకారం, వారి పితరులైన అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు, ఇశ్రాయేలీయులు భూజనులందరికీ ఆశీర్వాద కారణంగా ఉండునట్లు, వారికి అనేక కట్టడలను 613 ఆజ్ఞలను ఇచ్చాడు. అవి అమోఘమైన దీవెనలిచ్చేవే గాక, వాటిని అతిక్రమిస్తే వెంటనే శిక్షించే మరణ శాసనాలుగా ఉంటాయి. వాటిని అమసరించలేక పోవటం వలన యూదులు, దేవుని కోపానికి గురై భూదిగంతాల వరకు చెదరగొట్టబడి, నిస్సహాయమైన గొర్రెలుగా నాశనమైపోయారు. జెకర్యా%ం%:7 మిగిలి ఉన్నవారిని వారి పితరుల వాగ్దాన భూమియైన పాలుతేనెలు ప్రవహించు ఇశ్రాయేలు దేశానికి తీసుకువస్తానని వారి దేవుడు నాగ్దానం చేశాడు. అయితే వారిని ఎప్పుడు, ఎవరి ద్వారా. ఎలా తీసుకు వస్తాడో ఎవరికి తెలువబడలేదు. కాని, మర్త్యయుక్తంగా ఉన్న ఆ వాగ్దానం నెరవేర్పు నిమిత్తమై దేవుడు, తనమ పంపాడనీ యేసుక్రీస్తు హఠాత్తుగా యూదు యాజకులకు తెలియజేశాడు. వారి దేవుని లేఖానాల ప్రకారమే యేసు చనిపోయి, సమాధిచేయబడి, పునరుత్థానుడై (తిరిగి లేపబడి) దేవుని సన్నిధిలో సింహాసనాసీనుడై ఉన్నాడు. కాని, చెదిరిపోయిన ఇశ్రాయేలీయులను తను నాగ్దాన దేశం చేర్చే ప్రక్రిం ప్రక్రియ వెంటనే వెరవేరలేదు. కాని ఆయన శిష్యుల ప్రచారాల వలన, బైబిలు చదవటం ద్వారా ప్రపంచమంటూ ఉన్న ఇశ్రాయేలీయులకు జ్ఞానోదయం కలిగింది. ఫలితంగా లక్షలాదిమంది ఇశ్రాయేలీయులు తమదేశం చేరుకున్నారు. ఆవిధంగా దేవుడు, ది,14-04-1948న ఇశ్రాయేలీయులకు వారి ఇశ్రాయేలుదేశాన్ని అనుగ్రహించాడు. ఇంకన భూదిగంతాల నుండి ఇశ్రాయేలీయులు తమ పితరులదేశానికి వస్తూనే ఉన్నారు, కాని యేసు మరణ ప్రభావం, మూడవ యెరూషలేము మందిరం కట్టబడే సమయానికి పూర్తిగా నెరవేరుతుంది. ప్రభావం.

యేసు చెప్పిన ఉపమానాలు, చేసిన సమలన్నీ, వారి సీతరుల దేవుడు చెప్పిన విషయాలు, మహాత్కార్యాలేనని, వేవేమి స్వంతగా చేయలేదని యేసే ఇశ్రాయేలీయులకు స్వయంగా చెప్పాడు. అందుచేత, యేసు క్రీస్తు చెప్పిన మాటలన్నీ మంచి తెలివితో అనుసరించిన ప్రతి దేశం అత్యున్నత స్థాయికి చేరింది. ఆదేశ ప్రజలు దేవుని సృష్టి పరిణామ క్రమంలో దాగి ఉన్న అనూహ్యమైన విషయాలను కనుగొని ప్రపంచానికి సుఖప్రదమైన జీవితాలను అందించారు. యేసు మాటలను చెడు తెలివిలో వీరాకరించిన ప్రజలుగల దేశాలు అశాంతిని హత్తుకున్నాయి. కొన్ని వందల సం.రాల పాటు దేవుని దయను పొందిన దేశాలు, చెడ్డతెలివితో ఇశ్రాయేలీయులకు ఇబ్బందులు కలుగజేయటం ప్రారంభించాయి. ఆకారణంచేత, గతంలో నాశనమై మృత సముద్రంగా మారిన, సొదమ గొమొర్రా పట్టణాల ప్రజలవలే, భక్తిహీనతతో వెర్రితనముతో నిండిన నెమ్మదిలేని సమాజం భూమిపై నేడు విస్తరిస్తుంది. కాని, దేవుని లేఖనాలను భౌతిక దృష్టితో కాకుండా, కేవలం ఆధ్యాత్మిక దృష్టితోనే చూడాలని హెచ్చరించే వారు ఎవరూ లేకుండా పోయారు.

గత వెబుకద్నేజర్ రాజు ప్రపంచాన్ని పాలిస్తున్న కాలంలో తెలియజేయబడిన, యెరూషలేము మందిరం వమూనా ప్రకారం, మరి కొద్ది నెలలలో మూడవ మందిరం నిర్మించబడుతుంది. యేసు పునరుత్థాన శక్తిని హత్తుకోక పోయినా, నశించిన ఇశ్రాయేలు యూదులు, అన్య దేశాలనుండి తమ వాగ్దాన దేశానికి చేరుకుంటున్నారు. కాని యేసు పునరుత్థాన సత్యాన్ని అస్వాదించిన యూచేతరులు మాత్రం ఇశ్రాయేలీయుల పితరుల దేవుని గురించిన భయము. భక్తి విశ్వాసాలను, జ్ఞాన తేజస్సును ధరించుకొని, 3వ యెరూషలేము మందిరంలో దేవుని సన్నిధిని కనపడటానికి, తమ ఇష్ట వస్తువులను కానుకలుగా సమర్పించటానికి భూదిగంతాలనుండి ప్రవాహంపలే పస్తారు. వారందరి ఆత్మలకు దేవుని సన్నిధిచేరే ముద్ర వేయబడుతుంది. ఈ విషయాలు నెరవేరటానికే ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు సమకూడి వస్తున్నాయి.

అవిదంగా ఇశ్రాయేలీయుల సీతరుల దేవుని ప్రణాళికలో యేసును గురించి వ్రాయబడిన లేఖనాలన్నీ నెరవేర్చబడి ఆయన పేరు మరుగు చేయబడుతుంది. ఇదే యేసు మరణించి తిరిగి బేవబడుట ద్వారా యూదులకు, యూర్జేతరులకు దేవుడు ఏర్పాటుచేసిన నిజమైన ప్రయోజనం. కనుకనే భూజనులందరూ యేసు పునరుత్థాన శక్తిని ఆస్వాదించాలని క్రైస్తవ సువార్త స్వరము భూదిగంతాల వరకు శ్రావ్యంగా వినిపించబడుతుంది.

## జేఈఈ మెయిన్ పరీక్షలో విజ్ఞాన్ విజయపరంపర



చేబ్రోలు, మేజర్ న్యూస్ : ఐఐటీ - జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో "విజ్ఞాన్" విద్యార్థులు విజయపరంపర మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ- జేఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం పర్సంటైల్ సాధించారు. ఇందులో వై. విష్ణుకార్తీక్ (99.45), ఆర్.శ్రీకాంత్ (98.38), కే.విష్ణు వర్ధన్ (98.05), ఎం.ఉమేష్ ఎన్ఎస్ఎల్ నారాయణ్ (97.01), ఎస్.ప్రేమ్ సాగర్ (96.33), ఏ.రిత్విక్ (96.30), ఎస్డీ.అర్షద్ (96.29), ఎస్కే ఎంరోజ్ బాషా (96.13), ఆర్.నాగ జశ్వంత్ (94.11), ఎంవీ. గౌతమ్ రెడ్డి (93.74), కే.చరణ్‌రాజ్ (93.73), వీ.కౌశిక్ (93.47), వీ.యశ్వంత్ మణికంఠ (93.11), ఎస్.అవినాష్ (91.08), (93.55), సీ.రేవంత్ (93.45), పీ.అమర్ లోకేష్ (93.48), ఎల్పీజీ సాయి (92.24), బీ.సాయి రామ్‌రెడ్డి (92.16), వై నాగ వీర కార్తికేయ (90.96), కే.తరుణ్ గుప్త (90.49), బీ.హేమంత్ (90.21)లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు. గత 48 సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యా విధానం వల్లనే తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహన్ రావు, వై. వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## శ్రీ దత్త సాయి, పున్నం హాస్పిటల్‌లో అగ్నిమాపక వారోత్సవాలు

- కె శ్రీనివాసరావు అగ్నిమాపక అధికారి



పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలో అగ్ని మాపక వారోత్సవాలు ఆరవ రోజు సందర్భంగా ఈ రోజు శ్రీ దత్త సాయి హాస్పిటల్, ఉన్నం హాస్పిటల్స్ నందు ఐసియు నందు స్మోక్ తో కూడిన అగ్ని ప్రమాదాలు జరిగితే పేషెంట్ లను ఏవిధంగా రక్షించి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ రెస్క్యూ ఆపరేషన్ ఏవిధంగా చేయాలో ప్రదర్శన పూర్వకంగా అవగాహన కల్పించి, మాక్ డ్రిల్ నిర్వహించట మైనది. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారి కె శ్రీనివాసరావు, డాక్టర్ వి శ్రీనివాసరావు, డాక్టర్ పున్నం నాగ మల్లికార్జున రావు, డాక్టర్ పున్నం దీపిక, డాక్టర్ సాయి నివేదన, అగ్ని మాపక సిబ్బంది పి వి రమణ రావు, పి వి సుబ్బారావు, షేక్ టిప బాద్షా, జె మణికంఠ మొదలగు వారు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయి

- ఐఎన్టీఎస్ఓ పరీక్షల్లో మంగళగిరి విద్యార్థుల ప్రతిభ - అభినందించిన పోతినేని శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన ఐఎన్ టీఎస్ఓ (ఇంటర్ నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఒలెంపియాడ్) పరీక్షల్లో మంగళగిరి నగరంలోని షరాఫ్ బజారులోని శ్రీచైతన్య టెక్నోస్కూల్ 5వ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా శనివారం మెదటి బహుమతి గెలిచిన ఎన్.సాత్విక్ చౌదరి (3వ తరగతి), రెండవ బహుమతి డి. జ్ఞాన జ్యోతి (8వ తరగతి), మూడవ బహుమతి ఎ.చైత్రిక లహరి (6వతరగతి) లను పోతినేని శ్రీనివాసరావు సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీ కృష్ణ, ఆర్.ఐ జే.రాజేష్, ప్రిన్సిపల్ కే.వాసు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి

### జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మేజర్ న్యూస్:**

రోజు రోజుకి మారుతున్న మనిషి ఆధునిక జీవన పరిణామ క్రమంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం ఊహించని స్థాయిలో పెరిగిపోయిందని ఈ క్రమంలో కొండలా పేరుకుపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెనుప్రమాదంగా మారాయని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీనివాసరావుతోటలో జరిగిన ర్యాలీలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ చెక్ అనే దీమ్ తో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లు , దుజాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సచివాలయం సిబ్బంది ఆర్ ఆర్ ఆర్ సెంటర్ల ద్వారా సేకరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజలు , వ్యాపారులు తమ ఇళ్లల్లో దుకాణాల్లో పాడైపోయిన ఫోన్ , టీవీ, వాషింగ్ మిషన్ , కంప్యూటర్లు, మిక్సీల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ఎప్పటిక ప్పుడు తొలగించాలని కోరారు. కొన్నిటిని రీసైక్లింగ్ చేయటం ద్వారా ఆదాయన్ని కూడా పొందవచ్చున్నారు. విచ్చలవిడిగా పేరుకు పోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణంతో పాటూ ప్రజా రోగ్యం కూడా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజావ గాహన ద్వారానే ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధ్యమౌతుంద న్నారు. పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థలు, మేధావులు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల పిలుపునందుకొని అందరం కలిసికట్టుగా పర్యావరణాన్ని కాపాడుకుందామని ఆళ్ళహరి అన్నారు. తొలుత రాఘవయ్య పార్కు నుంచి అచ్చయ్యడాబా సెంటర్ వరకు సచివాలయం సిబ్బంది, విద్యార్థులు , స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

వారితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా, టీడీపీ నేతలు షేక్ నాగుర్, షేక్ సుభాని, ఆదం, గిలక్కోడి ప్రసాద్, నాగుర్ వలి, బీజేపీ నేత అప్పిశెట్టి రంగా, మంత్రి లోకేష్, సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, సంధ్య, కమల, బ్రాహ్మణి, లింగాచారి, వేస్లీ, డోలా లక్ష్మి, దివ్య, మౌనిక, సుజాత, బుల్లి, అనూష, ప్రభు, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్

### నిర్వహించిన పోలీసులు అధికారులు సిబ్బంది



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు. నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బంది కలిసి పోలీసు ప్రధాన కార్యాలయం, సబ్ డివిజన్ అధికారుల కార్యాలయాలు, సర్కిల్ ఇన్స్పెక్టర్ల కార్యాలయాలు, అన్ని పోలీస్ స్టేషన్లలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు.పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు.పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలీసు ప్రధాన కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు AR డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి , వెల్ఫేర్ ఆర్.ఐ L.గోపీనాథ్ మరియు ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సాంబశివరావు జన్మదిన వేడుకలు

- నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ వనమా సాంబశివరావు (వనమా శివ )జన్మదిన పురస్కరించుకొని శాసన సభ్యులు, డా. చదలవాడ అరవింద బాబు, వారికి జన్మదిన శుభాకాంక్షలు చెప్తూ చిరు సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు మనెం షరీఫ్, డాక్టర్ రాంప్రసాద్, హనుమ ప్రసాద్ ,గుత్తా అంకమ్మ చౌదరి,స్ కె రెహమాన్ షరీఫ్ .వున్నారు



## స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతం

### : సి ఐ విజయ్ చరణ్



**పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్:**

నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. పోలీస్ స్టేషన్ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య పరిరక్షణ కోసం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్టేషన్‌లోని సిబ్బంది అంతా సానుకూలంగా పాల్గొని, స్వచ్ఛతపై తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. అందరూ కలిసికట్టుగా శ్రమించి, ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచే దిశగా కీలక పాత్ర పోషించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి శుభ్రతపై అవగాహన పెంచే విధంగా ఉండే అవకాశం ఉంది.

## స్థానిక గాంధీ పార్క్ వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ నగరాలు స్వచ్ఛ గ్రామాలు స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మాసం మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందిఈ కార్యక్రమం లో భాగంగా ఏప్రిల్ మూడో శనివారం ఇ చెక్ అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందినరసరావుపేట లోని స్థానిక గాంధీ పార్క్ వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ,శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం లో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు,ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు,టీవీలు రేడియో,మొబైల్ ఫోన్ లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై అవగాహన ప్రదర్శనను అధికారులు ఏర్పాటు చేశార మెప్మామరియు మున్సిపాలిటీ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్టాల్స్



నుఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కు సంబంధించిన ప్రదర్మన ను జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు పరిశీలించారు.

## జేఈఈ మెయిన్ ఫలితాలలలో

# శ్రీ చైతన్య ప్రభంజనం

▸▸ ఆల్ ఇండియా జేఈఈ మెయిన్ 2025 లో 1వ ర్యాంకు వి అజయ రెడ్డిదే..


▸▸ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఆల్ ఇండియా జేఈఈ మెయిన్ 2025 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు వి అజయ రెడ్డి ( హాల్ టికెట్ నెంబర్ 250310 255592) 1వ ర్యాంకు డి. మహి(హాల్ టికెట్ నెంబర్. 250310016185), 9వ ర్యాంకు టి షివేన్ ( హాల్ టికెట్ నెంబర్. 250310391420), 10వ ర్యాంకు ఎస్ జింధాల్ (హాల్ టికెట్ నెంబర్. 250310236696) లతో పాటు 100 లోపు 25 ర్యాంకులు సాధించి కనీ విని ఎరుగని రీతిలో ర్యాంకుల పంట పండించిన శ్రీ చైతన్య విద్యార్థులకు, అందుకు తోడ్పాటునందించిన అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం దుర్గాప్రసాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నాటు నుండి నేటి వరకు అత్యుత్తమమైన విద్యా బోధనలో ఎవరికీ అందనంత ఎత్తులో ఎదిగి ఒదిగిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు తమపై నమ్మకం ఉంచిన విద్యార్థులు తల్లిదండ్రులకు జవాబు దారిగానే ఉంటున్నామన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యకు, అతి తక్కువ ఫీజులతోనే అత్యుత్తమ ర్యాంకుల సాధనలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో పనిచేస్తున్న అధ్యాపక,అధ్యాపకేతరుల కృషి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. గుంటూరు జోన్ నుండి అన్ని కేటగిరిలలో కలిపి ఎన్. హేమంత్ అభిరామ్ 18వ ర్యాంకు , ఎన్ పవన్ సాయి తేజ 102 వ ర్యాంకు , ఎస్ హర్షవర్ధన్ రెడ్డి 104వ ర్యాంకు, వి సాయి శ్రీరామ్ సాత్విక్ 130 ర్యాంకు , ఎల్ కార్తికేయ 149వ ర్యాంకు, కె అనిల్ కుమార్ నాయక్ 184 వ ర్యాంకు, ఎండీ తబిష్ అయాన్ 241వ ర్యాంకు, కె హర్ష వర్ధన్ రెడ్డి 251 వ ర్యాంకు, బి రుద్రతేజ 278 వ ర్యాంకు, వి హర్షవర్ధన్ రెడ్డి 282వ ర్యాంకు, జి సాయి మనోజ్ 377వ ర్యాంకు , డి చరణ్ సాయి రెడ్డి 402వ ర్యాంకు, జి వైష్ణవి 4 39 వ ర్యాంకు కే జ్యోతి స్వరూప్ 470 వ ర్యాంకు, టి మణికంఠ 638 వ ర్యాంకు, ఆర్ సాయి పవన్ రోహిత్ 828వ ర్యాంకు , ఆర్ సాయి గోపాల్ నాయక్ 8 92వ ర్యాంకు, డి రోహిత్ 915వ ర్యాంకు, డి ఇలియజర్ 916 వ ర్యాంకు లతో పాటుగా వెయ్యిలోపు 19 మంది 2000 లోపు 38 మంది 5000 లోపు 72 మంది 10000లోపు 210 మంది ర్యాంకులతో విజయం సాధించారన్నారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్, డీన్స్ సురేష్, చంద్రశేఖర్, క్రిష్ణ అసోసియెట్ డీన్ హరిబాబు, ఏజియమ్ ఎల్ టి సి శ్రీనివాస్. అన్ని క్యాంపస్ల ప్రిన్సిపల్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి పేరెంట్స్‌కు, ఆధ్యాపకులు అభినందనుల తెలియజేసినారు.

## మార్కెట్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ నందు ఆదివారం జరగబోయే నూతన మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పనులను అధికారులతో కలిసి శనివారం సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పరిశీ లించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న కూటమి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రను సాధించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

▸▸ స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ వెల్లడి

▸▸ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాల వ్యర్థాలను సైంటిఫిక్ పద్ధతిలో ప్రాసెస్ చేయటం ద్వారానే పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సర్కుల్ ఎకానమీని సృష్టించవచ్చుని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్రాలో భాగంగా ఈ-వ్యర్థాల నిర్వహణపై గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగర కమిషనరు పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు షేక్ సజీలా, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులతో కలసి పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, నగర పాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు మొక్కలు నాటి, నగరంలో ఈ %-% వ్యర్థాల సేకరణ చేసే వాహనంను ప్రారంభించి, సిగ్నేచర్ క్యాంపెయిన్ లో సంతకం చేశారు . ఈ -వ్యర్థాల నిర్వహణపై ఏపి కాలుష్య నియంత్రణ మండలి, ఆర్ఈఎస్ఆర్ఆర్ సంస్థ, స్వర్ణాంధ్ర %-% స్వఛ్ఛాంధ్ర ఫోటో ఎగ్జిబిషన్, జిఎంసి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కౌంటర్,నారాకోడూరు, మూట్లూరు, సిరిపురం, పేరేచర్ల, జీజీపాలెం, రావెల జిల్లా పరిషత్ హైస్కూల్, డిల్లీ పబ్లిక్ స్కూల్, సుమేధ, వీఐటీ, ఎస్ఆర్ఎం విధ్యార్థులు, ఐటీసీ, రాజధాని ఎయిర్ కండీషనింగ్ మరియు రిఫ్రజరేషన్ టెక్నిషియన్ వెల్ఫేర్ అసోసియేషన్, గుంటూరు మొబైల్ టెక్నికల్స్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దటంలో బాగంగా ప్రతి నెల మూడవ శనివారం అన్ని పట్టణాల్లో, గ్రామాల్లో స్వర్ణాంధ్ర - స్వఛ్ఛంద్ర కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక థీమ్ తో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అన్నిప్రభుత్వ శాఖలతో పాటు ముఖ్యమైన 11 ప్రభుత్వ శాఖలలో స్వచ్ఛత కార్యక్రమాలపై సూచికలను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్ననేపథ్యంలో ఈ-వ్యర్థాలు ఉత్పత్తి కూడా ఎక్కువుగా ఉంటుందన్నారు. వీటిని సరైన పద్ధతిలో ప్రాసెస్ చేయకుండా పారవేస్తే భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ-వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈనెల స్వర్ణాంధ్ర - స్వఛ్ఛంద్ర కార్యక్రమంలో ఈ -చెక్ అంశంపై కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు ఈ-వ్యర్థాల సేకరణకు గుంటూరుతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లింగ్ (ఆర్ఆర్ఆర్) సెంటర్లును ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా జరుగుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో 1.90 కోట్ల మంది పాల్గొన్నారని, స్వచ్ఛత కార్యక్రమాలను ఉద్యమంగా యుద్ధప్రాతిపదికన ప్రజలు, అధికారుల, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల బాగస్వామ్యంతో కొనసాగించటం ద్వారా స్వచ్ఛంద్ర తద్వారా స్వర్ణాంధ్ర సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర స్వచ్ఛంద్రా కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని 2047 నాటికి స్వచ్ఛతలో అగ్రగామిగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలను భాగస్వాములను చేసి ప్రజలకు స్వచ్ఛత కార్యక్రమాలపై నిరంతరం అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ఈ నెల స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా ఈ -వ్యర్థాల నిర్వహణకు సంబంధించి రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లింగ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పిచంటం జరుగుతుందన్నారు.

ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాలు తయారీ చేస్తున్న కంపెనీలు బాధ్యతగా ఈ - వేస్ట్ ను రీసైక్లింగ్ చేసేలా రాష్ట్రంలో ఈపీఆర్ చట్టంను సక్రమంగా అమలు చేయటం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక అంశంతో జనవరి నుంచి స్వర్ణాంధ్ర - స్వఛ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజలు , ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సేవ సంస్థల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు.

ప్రజలు ఈ - వ్యర్థాలను ఎక్కడిపడితే అక్కడ పడవేయకుండా ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు అందించి సురక్షితమైన పర్యావరణంకు సహకరించాలన్నారు.కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రతి నెల3వ శనివారం చేపట్టే స్వచ్ఛ కార్యక్రమాల్లో గుంటూరు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు అవుతున్నారన్నారు. . నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా స్వచ్ఛ అంధ్ర సాకారమవుతుందన్నారప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ విజన్ 2047 లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అత్యుత్తమంగా తీర్చిదిద్దుకుందామన్నారగుంటూరు తూర్పు శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు విరివిగా అవగాహన కల్గించడం, రీసైక్లింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురావడం చేయాలన్నారు. గుంటూరు పశ్చిమ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నుండి ఎదురయ్యే ప్రమాదాన్ని ప్రజల భాగస్వామ్యం, అధికారుల కృషితోనే అడ్డుకోగలమని తెలిపారు.


సభా కార్యక్రమానికి ముందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా కలక్టరేట్ నుండి శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని శాసన సభ్యులు నజీర్ అహ్మద్ , గల్లా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో నగర ఇన్ చార్జి మేయర్ సజీలా, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి , జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , డీపీఓ నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య , జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , డీడీ గ్రౌండ్ వాటర్ వందనం, సిపిఓ శేషశ్రీ , పీడీ డ్వామా శంకర్ , ఉపాధి కల్పన అధికారి దుర్గాబాయి , నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేశు , డిప్యూటీ కమిషనర్లు, కార్పొరేటర్లు , అధికారులు పాల్గొన్నారు. సభా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, ఆర్డిఓ కె.శ్రీనివాస రావు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నజీనా బేగం , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయికుమార్, మెప్మా పీడీ విజయలక్ష్మీ, ఎస్సీ కార్పరేషన్ ఈడీ దుర్గాబాయి, ఆర్డీవో శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఉపా సెల్ పిఓ రామారావు, స్థానిక కార్పొరేటర్ పి.సమత, తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తులకు భోజన ప్యాకెట్లు పంపిణీ



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని అన్నార్తులకి, వృద్ధులకి అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత క్యాలిబర్ జాని సహకారంతో షేక్ ముంతాజ్ బేగం పుట్టిన రోజు సందర్భంగా శనివారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘ నాయకులు చింకా అంకమ్మ రావు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇప్పటికే ఈ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పేద మహిళలకి కిరాణా సరుకులు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకి ఫీజులు చెల్లింపు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిల్లికతుపుల నాగేశ్వరరావు, బొంతా కోటయ్య, శివ పాల్గొన్నారు.

## పెదకాకానిలో ఈ -వేస్ట్ కియోస్క్ కౌంటర్ ప్రారంభం



పెదకాకాని, మేజర్ న్యూస్:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెదకాకాని గ్రామ సెంటర్ నందు పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**బీసీలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన**

## బీసీ సంక్షేమ సంఘం గురజాల నియోజకవర్గం



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత తురక వీరస్వామిని నియమించటం ఎంతో సంతోషకరమైన విషయంగా భావిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ కళామండలి రాష్ట్ర కన్వీనర్ ముప్పన వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. గురజాల నియోజకవర్గంలో బీసీల అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తూ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి బీసీ నాయకత్వాన్ని ముందుండి నడిపిస్తున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ సమావేశంలో కొక్కెర కొండలు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు యడవల్లి కొండల గౌడ్, ఖాసీం సైదా, యరగాని లడ్డు (వెంకట్), దాసరి నాగరాజు, నలబోతుల గాలయ్య, మల్ల రవి, దగ్గు నాగేశ్వరరావు, జనతా గ్యారేజ్ సైదా, వల్లెపు రామకృష్ణ ,దేవళ్ల దుర్గారావు, జమ్మిశెట్టి రామకృష్ణ, వాయిరి ప్రసాదు, నడికుడి వెంకటేశ్వరరావు, సలీం, కుంచపుశ్రీను, నారబోయిన నరసింహారావులు, తదితరలు పాల్గొన్నారు.

# వాడవాడలా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర



**సత్తెనపల్లి:** స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం సత్తెనపల్లి పట్టణంలో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి, అన్నా క్యాంటీన్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్, మున్సిపల్ మేనేజర్ సుభాని, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.వి. సారధి, స్థానిక ప్రజలు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు ర్యాలీలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ -వ్యర్థాలలో పనికిరాని మొబైల్స్, టీవీలు, రేడియోలు, కరెంటు వైర్లు, డిష్ వైర్లు, వాడి పడ వేసినటువంటి వాటిని వాడడం వల్ల కలిగే అనర్థాలు గురించి వారు వివరించారు. వాటిని కాల్చడం వలన మానవుల పైన నిద్ర రాకపోవడం, వాంతులు, ఆకలి మందగించడం, తలనొప్పి, కడుపు నొప్పి, డయేరియా, ఊపిరితిత్తుల క్యాన్సర్, జంతువుల పై, మొక్కల పైన కూడా ప్రభావం చూపుతుందని, భూగర్భ జలాలు కలుషితమవుతాయని, పదార్థాలను నేల లోనికి ఇంకి పర్యావరణం పైన వాటి ప్రభావం చూపుతుందని తెలియజేశారు.


**గుడిపూడిలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర.**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ను స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినం గా పాటించాలని పిలుపు ఇచ్చిన నేపథ్యం లో గుడిపూడి గ్రామంలో సత్తెనపల్లి ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో ఏప్రిల్ నెల థీమ్ ఈ చెక్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు) పై కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామం లోని పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ... ప్రజల భాగస్వామ్యం తో ఈ వ్యర్థాల తొలగింపు కార్యక్రమం శాస్త్రీయ పద్ధతి లో జరగాలని కోరారు. క్లాప్ మిత్రా లు ఎలక్ట్రానిక్ వ్యర్థాల ను ప్రతి కుటుంబం నుండి సేకరించాలని, అలా మండలం లోని 25 గ్రామాల నుండి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నందిగామ లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం కు తరలించాలన్నారు. అనంతరం వాటిని జిల్లా స్థాయి కి పంపవలసి ఉంటుందని వెల్లడించారు. ప్రజా ప్రతినిదులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అందరూ ఈ వ్యర్థాల తొలగింపు పై శాస్త్రీయ అవగాహన ను పెంచుకొని కాలుష్య రహిత గ్రామాల ఏర్పాటు కు సహకరించాలని కోరారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల ఆరోగ్యం, పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. అనంతరం గ్రామ ప్రజలు, స్థానిక పాఠశాల విద్యార్థుల తో కలిసి ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను ఎంపిడిఓ అందరితో చేయించారు. అనంతరం సర్పంచ్ తొరటి తిరుపతయ్య ఆధ్వర్యం లో జరిగిన గ్రామ సభ లో ఎంపీటీసీ, వార్డ్ సభ్యులు, డిప్యూటీ ఎంపిడిఓ ఏ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, స్థానిక టీడీపీ నాయకులు లగడపాటి గజానన, గద్దె అప్పారావు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గుడిపూడి తో పాటు మండలం లోని మిగిలిన 24 గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ను నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపిడిఓ ఏ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

**స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కమిషనర్ పి శ్రీధర్**

**పిడుగురాళ్ల :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న



స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పిడుగురాళ్ల పట్టణంలోని గృహాల్లో ఉన్న పనికిరాని ఎలక్ట్రికల్ పరికరాలను సేకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, ఆయా శశివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ.. పట్టణాలు పరిశుభ్రత కోసం ప్రభుత్వం అన్ని సర్వేలు తీసుకుంటుందన్నారు. చెత్త నిర్వహణ కార్యక్రమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి ప్రధాన మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వార్డుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లా శ్రీనివాసరావు, లెక్కల విష్ణుమూర్తి, ప్రసాద్, ఆర్.ఎం.పి డాక్టర్స్ వడ్లమూడి వెంకయ్య, వలి, టీడీపీ పిడుగురాళ్ల పట్టణ అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు, చల్లగుండ్ల రూబెన్, ఆయా వార్డుల ఇన్చార్జ్‌లు, బూత్ ఇన్చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**స్వచ్ఛంద కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపాలిటీ**




నరసరావుపేట:స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా నరస రావుపేట మున్సిపాలిటీ వారు నిర్వ హించిన ఇ- వేస్ట్ సేకరణ కార్యక్ర మంలో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆర్డీవో కమీషనర్ డిఈ పాల్గొన్నారు గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇ -వేస్ట్ సేకరణ ఎలక్ట్రానిక్స్ వస్తువుల్ని సపరేట్గా సేకరించి సంబంధిత ప్లాంట్స్ కి పంపించి డిస్పోలు చేస్తారు వాటిని మరల రీసైక్లింగ్ చేస్తారు అని నర్సారావుపేట ని ప్రతి ఒక్కరు శుభ్రం చేసుకోవడం మన బాధ్యత అని స్వచ్ఛత నరసరావుపేట లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు

**ఈ-వ్యర్థాల కాలుష్యంతో ముందుతరాల భవిష్యత్తుకే తీరని చేటు: జీవీ, లావు**



వినుకొండ : రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పేరుకుని పోతున్న ఈ వ్యర్థాలతో భవిష్యత్ తరాలకు తీరని చేటని, సమర్థ నిర్వహణ పరిష్కారమని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో ఎంపీలావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ఎంపీ లావు, చీఫ్‌విప్ జీవీ ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు, కూటమినేతలతో కలిసి పరిసరాలలో చెత్త శుభ్రం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రీ సైకిల్, రీప్రాసెస్, రీ యూజ్ విధానం, డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ లావు ప్రతి ఇంట్లో ఈ-వేస్ట్‌ను సమర్థంగా నిర్వహించుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 80లక్షల టన్నుల వరకు సాధారణ వ్యర్థాలు పేరుకుపోయాయని, వాటికి ఈ-వ్యర్థాల ను కలిస్తే సమస్య తీవ్రం అవుతుందన్నారు. వ్యర్థాల కారణంగా కొన్నిప్రాంతాల్లో మనుషులు నివసించలేని దుస్థితి ఇప్పటికే చూస్తున్నామని, భవిష్యత్ అలా కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేరుచేస్తున్నట్లే ఈ వ్యర్థాలనూ జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలన్నారు. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ఆరోగ్యం బావుండాలంటే ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దిల్లీ లాంటి ప్రాంతాల్లో కాలుష్యంతో ఊపిరితిత్తులు సహా అనేక అనారోగ్యాలు వస్తున్నాయని, మరణాలు సంభవిస్తున్నాయని, క్యాన్సర్లు ప్రబలుతున్నాయన్నారు. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణపై దృష్టి పెట్టాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టినట్లు 2047కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక భూమిక పోషించనుందన్నారు. ట్యూబ్ లైట్లు, మొబైల్ ఫోన్లు, వైర్లు, పాతటీవీ లు, బ్యాటరీలు అనేకరూపాలైన ఈ-వ్యర్థాలను మున్సిపల్ సేకరణ కేంద్రాల్లోనే ఇవ్వాలని కోరారు. స్వచ్ఛత, ఈ వ్యర్థాల నిర్వహణ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులతోనే కాక... ప్రజలూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, ఇస్మాయిల్, విద్యాశాఖ అధికారి జఫరుల్లా, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దటంలో సీఎం కృషి అనిర్వచనీయం.

## కెఎల్ యులో నూతన వ్యవస్థల ఏర్పాటుపైన ఒక రోజు కార్యశాల

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
తాడేపల్లి కే ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని బీసీఏ, యంసీఏ విభాగాలు సంయుక్తంగా కే ఎల్ ఏ సీ ఐ సి సహకారం తో యూనివర్సిటీ విద్యార్థులకు నూతనఆవిష్కరణలు, నూతన వ్యవస్థలను ఏర్పాటుచేయడంలో కావలసిన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు శనివారం ఒక రోజు కార్యశాలను ఏర్పాటు చేశారు. కెఎల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. సుబ్రహ్మణ్యం, బిసిఏ విభాగాధిపతి డాక్టర్ భగవాన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కార్యశాల లో తెలుగు రాష్ట్రాలలో వివిధ స్టార్ట అప్ లను నిర్వహిస్తున్న ప్రముఖులు ఎన్ పి రోడాక్స్ సీఏ ఓ మాదాల భరత్ కుమార్, స్పాట్ టైమ్ సీఏ ఓ సతీష్ కుమార్, ఇంపాక్ట్ వ్యవస్థాపకులు ఫణిరామ్ నాగార్జున కొండ, మాగ్స్ మెన్ వ్యవస్థాపకులు సందీప్, ఇంటర్వ్యూ బడ్డీ వ్యవస్థాపకులు ఉజ్వల్ లు ప్యానెల్ చర్చలో పాల్గొని విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ వారికీ చక్కని అవగాహనా కల్పించారని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన మర్క్ జుకెర్ బర్గ్ గాని, జాతీయ స్థాయిలో ధీరుభాయి అంబానీ వంటి వారు గాని, తెలుగు రాష్ట్రాలకు చెందిన రామోజీ రావు లాంటి వారు గాని డబ్బులతో కాకుండా విభిన్నమైన ఆలోచనలతోనే ప్రఖ్యాతి చెందిన వ్యవస్థాపకులుగా ఏదిగారని పేర్కొన్నారు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జీవితంలో అప్రాధాన్యత, ప్రాధాన్యత, ప్రభావిత ,



విజయి, ప్రశస్త వంటి దశల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి యశస్వి కావడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యశాలకు సహకరించిన కే ఎల్ ఏ సీ ఐ సి సీఈఓ రమణ్ కాంత్ , హరి కృష్ణలకు కృత్జతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్ధి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ ఎస్.ప్రసాద్, ఎం సీ ఎ విభాగాధిపతి కిరణ్ , బీసీఏ విభాగాధిపతి డాక్టర్ భగవాన్ ,కే ఎల్ ఏ సీ ఐ సి ప్రతినిధులు నాగేశ్వర రావు , ప్రభుదేవ్, అధ్యాపకులు రామకృష్ణ, కిరణ్ బాబు, సిధార్థ రెడ్డి, నాగేంద్ర, ఫనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, అంకితభావాల్లో నేటితరానికి మార్గదర్శి గన్నమనేని వెంకయ్య

### విగ్రహావిష్కరణలో ఆయన సేవల్ని కొనియాడిన ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**
ప్రజాజీవితం, రాజకీయాల్లా క్రమ శిక్షణ, అంకితభావంతో పనిచేసే విషయంలో గన్నమనేని వెంక య్యనేటితరానికి మార్గదర్శి అని కొనియాడారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అధికారం లో ఉన్నా లేకున్నా నిజమైన కార్యకర్తగా, నాయకుడిగా వెంకయ్య సేవలు వెలకట్టలేనివి అన్నారు. వినుకొండ పట్టణంలోని వెన్నెల సూపర్ మార్కెట్ ఎదురుగా కాలువ కట్ట వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య విగ్రహాన్ని శనివారం వారివురు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూవెంకయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మిలటరీ నుంచి వచ్చి సర్పంచ్‌గా,



మండలస్థాయి నాయకుడిగా, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా ఆయన ఎదిగిన క్రమంలో వెంకయ్య అందర్నీ కలుపుకుని ముందుకు వెళ్లారన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీతో పాటు వ్యక్తి గతంగా తనకూ తీరని లోటని నివాళులు అర్పించారు. 2019 ఎన్నికల్లో ఓడి పోయిన మరసటి రోజే వచ్చి పార్టీ ఆఫీస్ వద్ద కూర్చుకుని వైకాపా ప్రభుత్వం నియంత పోకడలకు ఎదురునిలిచి పోరాడారన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గన్నమనేని వెంకయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఆయన నిబద్ధత, కార్యదీక్ష ఆదర్శనీయం, వారి ఆశయాలు కొనసాగించడం మనందరి బాధ్యత అన్నా రు. ప్రజల కోసం పని చేసినవారికి మాత్రమే వెంకయ్య తరహాలో గౌరవం లభిస్తుందని.. నేటి తరం అందరికీ అదే స్ఫూర్తి కావాలన్నారు. ఆయనకు ఇలాంటి మంచి కార్యక్రమాల ద్వారా నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, బిజెపి నాయకులు లెనిన్, జనసేన నాయకులు నాగ శీను రాయల్, నిస్సంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జూలకంటి.



వెల్దుర్తి,మేజర్ న్యూస్ :2025 ఇంటర్ పరీక్ష ఫలితాలలో భాగంగా అత్యధిక మార్కులు సాధించిన పల్నాడు, ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పల్నాడు మరియు ప్రతిభా జూనియర్ కాలేజీల విద్యార్థిని విద్యార్థులకు శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా బహువ ుతులు అందజేశారు. ఉన్నతమైన విద్యను అభ్యసించడం వలన విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయొచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఉన్నతమైన స్థానానికి చేరుకునేందుకు విద్య ప్రధమ పాత్ర పోషిస్తుంద విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, అదే విధంగా తమ గ్రామానికి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి మరియు కళాశాలల లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రివర్యులు వంగలపూడి. అనిత ని మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు.
– పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్



## ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

**గుంటూరు మేజర్ న్యూస్:** విద్యాహక్కు చట్టం 2009, సెక్షన్ 12 (1) సి ప్రకారం 2025–26 వచ్చే విద్యాసంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికై అర్హులైన వారు ఈ నెల 28.04.2025 నుంచి 15.05.2025 వరకు తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ https://cse.ap.gov.in నందు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సి. వి రేణుక ప్రకటనలో తెలిపారు. ప్రతి ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రతి కూల పరిస్థితులను ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఐదేళ్ల వయసు నిండిన వారికి మాత్రమే 1వ తరగతిలో ప్రస్తుతం అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సిలబస్ ఉన్న పాఠశాలల్లో ప్రవేశానికి 31.03.2025 నాటికీ, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 01.06.2025 నాటికి ఐదేళ్లు నిండి ఉండాలన్నారు. ఎంపిక రాష్ట్రస్థాయిలో ఉంటుందన్నారు.

## రూ.30 లక్షలు 72 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ.

### - పేదల పాలిట ఆపన్న హస్తం సీఎం సహాయనిధి - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి.

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
ఆపదలో ఉన్న పేద ప్రజల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 33 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షల 72 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.., కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 10 నెలల్లో ప్రజారంజక పరిపాలనను అందిస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.., వారికి ఆర్థిక చేయూతను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

**గుంటూరు మేజర్ న్యూస్:**
విద్యాహక్కు చట్టం 2009, సెక్షన్ 12 (1) సి ప్రకారం 2025–26 వచ్చే విద్యాసంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికై అర్హులైన వారు ఈ నెల 28.04.2025 నుంచి 15.05.2025 వరకు తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ https://cse.ap.gov.in నందు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సి. వి రేణుక ప్రకటనలో తెలిపారు. ప్రతి ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రతి కూల పరిస్థితులను ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఐదేళ్ల వయసు నిండిన వారికి మాత్రమే 1వ తరగతిలో ప్రస్తుతం అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సిలబస్ ఉన్న పాఠశాలల్లో ప్రవేశానికి 31.03.2025 నాటికీ, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 01.06.2025 నాటికి ఐదేళ్లు నిండి ఉండాలన్నారు. ఆర్ఫన్, హెచ్ఐవి. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఐదు శాతం, ఎస్సీలకు పదిశాతం, ఎస్టీలకు నాలుగుశాతం, వెనుక బడిన సెక్షన్స్, ఇతరులకు ఆరు శాతం సీట్లు లభిస్తాయన్నారు. ఎంపిక రాష్ట్రస్థాయిలో ఉంటుందన్నారు. మే 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల వద్ద ఉన్న డేటా తో పోల్చుకొని అడ్మిషన్లు ఇస్తారని తెలిపారు.ప్రస్తుతం చిరునామా ధృవీకరణ కోసం తల్లిదండ్రులు ఆధార్, రేషన్ కార్డు, ఓటరు కార్డు, భూమి హక్కుల పత్రం, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ జాబ్ కార్డ్, పాస్పోర్ట్, విద్యుత్ బిల్లు, రెంటల్ అగ్రిమెంట్ కాపీ డ్రైవింగ్ లైసెన్సుతో పాటు జనన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుకు సమర్పించాలన్నారు. సచివాలయాల డేటా ఆధారంగా మే 15 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులు ప్రవేశానికి అర్హతలు స్టేట్ ప్రాజెక్టు ఎస్పీడీ నిర్ణయిస్తారమన్నారు. లాటరీ ద్వారా మొదటి విడత ఫలితాలను మే 21 నుంచి 24 తేదీల మధ్య విడుదల చేస్తారనీ. సీట్లు పొందిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 2న ప్రకటించబడుతుంది. రెండో విడత ఫలితాలను జూన్ 6న విడుదల చేస్తారన్నారు. పూర్తి సమచారం కోసం 18004258599 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి వేడుకలు

పెదకాకాని,మేజర్ న్యూస్ :– బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 19వ, వర్ధంతి వేడుకలు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్ నందు ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ టిడిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.అరవింద బాబు

నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట పట్టణంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ సువార్త సమైఖ్యా ర్యాలీలో పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు దైవజనులు కలిసి ర్యాలీలో నడిచారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట పాస్టర్లు దైవజనులు పాల్గొన్నారు.





## సత్తెనపల్లిలో రన్ ఫర్ జీసస్

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం లో ప్రాంత సార్వత్రిక క్రైస్తవ సంఘాల సమాఖ్య, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివార%శీ% రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. సీయోను లూథరన్ దేవాలయం వద్ద నుండి ఆర్.సీ.ఎం చర్చి, రాజుల కాలనీ, బైపాస్ రోడ్, మునిసిపల్ ఆఫీస్, గడియార స్థంభం, గోళ్ళమూడి వారి వీధి, క్రిస్టియన్ పేట మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూ.పీ.ఎఫ్ ఫౌండర్ జి. సుధీర్ కుమార్, హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి పాస్టర్ కె. సత్యం, శతవార్షిక


అభివృద్ధికి ఆద్యుడు, సంక్షేమానికి ఆరాధ్యుడు
75 వసంతాలుగా వెలుగొందుతోన్న చంద్రుడు !
తెలుగు వారి గుండె గుడిలో కొలువైన నిండు దైవం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
మామిడి చంద్రశేఖర్ రావు
తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు
తక్కెళ్ళపాడు


APRIL 20
HAPPY BIRTHDAY CBN SIR
శిఖర సమాన వ్యక్తిత్వం, సమాజ శ్రేయస్సే ఆయన ధ్యేయం
నిత్య కృషీవలుడు, కాలంతో పోటీపడే తెలుగు సూరీడు
ఆధునిక సాంకేతికతా వినియోగంలో యువతకు పోటీ అతడు.
కార్యసాధనలో, సమస్యా చేధనలో కిరిటీకి సాటి ఆతడు,
విలువలెరిగిన నాయకుడు, పరిణితి చెందిన రాజనీతిజ్ఞుడు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కూరాకుల నాగేశ్వరరావు
దాచేపల్లి మండల టి.డి.పి నాయకులు


APRIL 20
HAPPY BIRTHDAY CBN SIR
దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకత్వం,
పాలనలో సమకాలీన దేశ నాయకులందరికీ ఆదర్శం,
క్రమశిక్షణ, కఠోర శ్రమ, ముందుచూపు,
మార్గనిర్దేశనం ...అన్నింటినీ మించి మానవత్వానికి,
నిజాయితీకి నిలువెత్తు రూపం, అభివృద్ధికి ట్రేడ్‌మార్క్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ॥శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
CM Sir
జన్మదిన శుభాకాంక్షలు
తోట వెంకటేశ్వర్లు
టి.డి.పి సీనియర్ నాయకులు - నారాయణపురం
(దాచేపల్లి)
తోట వెంకట్రామయ్య (వెంకట్)
జిల్లా తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి
నారాయణపురం - దాచేపల్లి


జన్మదిన శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
సరికొండ రామరాజు
అధ్యక్షులు
సీతారామశర్మ (బహదూర్)
జనరల్ సెక్రెటరీ
యర్రబాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్


జన్మదిన శుభాకాంక్షలు
నిత్య కృషీవలుడు, అలుపెరుగని పోరాట యోధుడు
ప్రజల మనిషి, అభివృద్ధి ప్రధాత
సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి
తెలుగు ప్రజల నమ్మకం, జనం మెచ్చిన నాయకుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
షేక్ ఇంతియాజ్
రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు
మహమ్మద్ ఆరిఫ్
తెలుగు యువత పట్టణ ఉపాధ్యక్షులు
మంగళగిరి
సయ్యద్ ఖాదర్ హుస్సేన్
మైనార్టీ సెల్ నాయకులు, మంగళగిరి
షేక్ షాహెన్‌షా
మైనార్టీ సెల్ నాయకులు, మంగళగిరి
షేక్ బుడే
మైనార్టీ సెల్ నాయకులు, మంగళగిరి